# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮.
సంచిక ౪౦.

1 192/
కాకినాడ:—శనివారము, అక్టోబరు, ౧, ౧౯౨౧.

చందా సం॥ రు 3.
విడిసంచిక అ ౧.

## ఓమ్.

పతితపావన దర్శన భాగ్య మొదవ
బాల్య మాదిగ నే యత్న పడితిగాని
తదనుగుణ్యము.గా కార్యతత్పరతను
జూపలేనైతి ఇట్టిది సైcప నగునె?
మౌఢ్యమున మునిగి యుండిన మానవులకు
బోధ సేయక పోతిసి బుధులు నన్నుc
దిట్టకుందురె? యిట్టిదౌ దిట్టతనము?
నట్టి యాఘుcడు గాదె నా యట్టివాcడు
తిండి తీర్థము లేకుండ మాడినట్టి
ప్రజలగాంచితి నాయొక్క ప్రజ్ఞ యేమొ
డబ్బు సుంతేని యీయక తరలి బాధి
తులను జూచితి నాకండ్లు తూట్లుపడవె?
రోగములవల్ల దుఃఖించు రోగసమితిc
గాంచి బాధల పోగొట్టc గడcగ నైతి!
గడుసు వాcడను నామనసు కరుగc బోదు
ప్రజ్ఞ గలిగిన దానికి ఫలిత మిదియె
తోడివారలc జూచి చేదో డొసంగి
సకల సత్కారముల నేను జక్కపెట్ట
బోక కొంపలc గూల్చెడి బుద్ధి జూపి
పతితుc డైతిని గతియేమి పరమ పురష?
సహజ కరుణా కటాక్ష వీక్షణము బరపి
నన్ను-~~బ్రోవు~~ము దేవ నిక నన్నుతింతు.

వే. వెం.

---

## నీవే గతివి.

గజరాజు మదిలోన గర్వించి మిక్కిలి
మకరిచే పట్టుబడ మరి యీశు గొల్వకయె
తనబలమె నమ్మకొని తగిన ప్రాణిక తోడ
పోరాటమును సల్పె పెద్ద కాలమున
ఆ తీరుననె మనము ఆపదల చిక్కగనె
ఈశు మది నెంచకయె యెన్నియో యత్నముల్
సల్పుదుము సఫలతను చక్కగా బడయకయె
తుదకు మన ప్రభు చెంత తప్పని రీతిగా,
"కరిరాజు బలముడిగి గర్వంబు విడనాడి
"నీవె గతి యనుమను" నీరస వదనుడై
ప్రార్థించి పిలువంగ ప్రేమతో నీశ్వరుడు
సరసుడై యాలించి శీఘ్రముగ నేతెంచి
మకరంబు తల ద్రుంచి మోక్ష మిచ్చిన రీతి"
మనుజ మాత్రులమగు మన మా విధంబుగనె
మదిలోన గర్వించి మన స్నేహితుల నమ్మి
విశ్వవిభుడై నట్టి విశ్వేశ్వరుని మరచి
వివిధ ప్రయత్నములలో విఫలత నొందంగ
విధిలేక మన మిక వినయముతో నీశ్వరుని
వెదకుటకు బూనగా వేడ్కతో నాతడు
వెనువెంట నుండియే వివిధరీతుల మనల
కాపాడి రక్షించు కరుణతో నాలించి
మన మొఱ లాలించి మనల మన్నించును
కావున మన మెపుడు గర్వమును విడనాడి
ప్రభుడైన ఈశ్వరుని పాదముల బట్టికొని
పామరత్వము మాని పాడంగ నాతడు
మన పాశముల ద్రుంచి మోక్షంబు నిచ్చును.

ఇ. సు. కృ.

# హిందూమతము—విరక్తి.

## (Swami Rama Thirta's secret of success.)

—————:-o-:—————

శ్రద్ధతోను పూనికతోను అక్కరతోను భయముతోను జేసిన పనివలన జయము గలుగుననుట యందఱికి దెలిసిన విషయము. ఒక నిమేషమును వృథా పోగొట్టక నిత్యము కృషి సలుపవలయును. సోమరితనము జంపు గొంకు అనుమానము మనల నావేశించెనేని మనము గెలువలేము. జయాపజయముల స్థితి యిట్లుండ విరాగులు సోమరులనియు పని లేక తిరుగువారనియు వారి చర్యలు సహింపరానివనియు వారి యాత్మజ్ఞానము అవివేకము వలన కలిగినదనియు కొందఱు ప్రశ్నింతురు. విమర్శనమునకై బూనుకొందము.

మన యాత్మశక్తిని విజృంభింపజేయుట పని యందుము. ఒక కార్యమున నిమగ్నులమై యావచ్ఛక్తులను వినియోగించి యత్యంతోత్సాహముతో నుండగా కొన్ని సమయములందు మైమరపు కలుగును. వేదాంతులు ప్రపంచేచ్ఛలను వదలి పరమార్థమును గోరి లోక ప్రబోధనము కొఱకో ఆత్మ ప్రబోధనము కొఱకో మఱి యేదేని యొక గొప్ప ప్రయోజనము కొఱకో యాలోచనలో దగిలి సర్వస్వమును మఱచియుందురు. నశ్వరములగు సుఖములు వారి యుద్దేశ్యమును జెడగొట్టవు. పట్టువలుఖలు లేకపోవుటచే వారికి హీనతరాదు. వారి కోరిక చాల గూఢమయినది. కొన్ని సమయములందు విచారించి విచారించి పరవశులగుదురు. పరవశత్వము వలన వారి యత్నము చెవరియుండలేదు. వారు చేయునది బయటి వారికి తెలియదు. వారు సుఖ సుషుప్తియందు దేలిరని భావించిరి. అంత మాత్రముచే వారు పని యెఱుగని సోమరులని మనము తలంపనగునా ? మనకు యోచించు శక్తి చాలదు. రక్తియొక్క యుత్కృష్టత విరక్తియనది కాని రక్తి లేకపోవుటగాదు. వారికి పనియం దాసక్తి కలదు. మనకన్న యెన్నియో మడుంగు లధికముగా లోక కల్యాణము కొఱకు చేయవలసిన పద్ధతులందు కృషి చేయుచుందురు. కావున పనిలేని వారని యూరక వారిని నిందింపదగదు.

రణరంగమున వీరోద్రేకము చేత నొడలు మఱచి యుద్ధమునకై గడంగి యుండుట యందు రక్తి విజృంభించినది గదా ?

ఆకసమునందు ఒకానొకప్పుడు వివిధరంగులచే నొప్పుచు ధనుస్సును బోలి యొక యాకృతి గాన్పించును. దానియందు నీటి బిందువుల చేరిక గలదు. ఒక కణమును బరీక్షించి నానారంగులు దెలియకుండుటచే దానిని నాస్తికమని మన మూహించి యాకృతి లేకపోయెనని యూహింతుమా ? ఇచ్చట పనివలన నేమి తేలినది ? రక్తియొక్క యుత్కృష్టత విరక్తియయ్యె గదా ?

మనము పనిచేయుచున్నాము గదా యని యహంభావమును దెచ్చుకొన జనదు. అహంభావ ముండిన మనము తప్పక నశింతుము.

కవీశ్వరుడు కలమును జేత బెట్టుకొని వ్రాయవలెనని యొక పనిగా కూర్చొనినచో నిష్ఫలారంభుడగుచున్నాడు. తన్నుదా మఱచియున్న కొన్ని సమయములందు కలమును జేత బెట్టుకొనన ప్పటికి గూడ వాగ్ఝరలు ప్రవాహములై దొరలి వచ్చుచుండుట లేదా ? పనిచేయుచున్నామను కోరికను వదలవలెను.

గణితశాస్త్రజ్ఞుని యనుభవమును బట్టి చూడగా లెక్కల వేయుచున్నానను జ్ఞానము నశించినప్పుడు వాడు లెక్కలను వేయగలిగి యున్నాడట.

అహంభావమును వదలి యీశ్వరుడు వేరు తాను వేరనియు కోరిక లేక భగవంతుని ధ్యానించుచు నతని ప్రేమరసమును గ్రోలి చిత్తము నర్పించి సందర్శనము బడసినచో నతడు సంతాపముల దీర్చి సన్నిధి నుంచికొని కౌగిటను నిచ్చి ఆనందాంబుధి నోలలాడ జేయును. రిత్తకోరికల చేత “ఇది నేను చేయుచున్నాను ఈపని నాచే చేయబడినది” యని తలంచుచుండుటచే పనికిమాలిన వార మగుదుము.

అడవులకు బోయి యుగ్రతపము గావింపబడ నక్కఱలేదు. సౌహార్ద్రబుద్ధితో వర్తించి పనియందు కౌశలమును అభిరతిని యత్యాశక్తిని జూపి ధర్మ నిర్వహణమునకై గడగి యుందువలన గలిగెడి యానందమున బరవశులమై పరమపిత కైంకర్యమునం దుందుమేని చాలును. ఇదియే కోరదగినది. దీనిమూలముననే యీశ్వర సాక్షాత్కారమును బొందుదుము.

ఒక దీపము ప్రకాశముగా వెలుగుచున్నది యనుకొందము. మండుచున్న వత్తి వ్యయము కొఱకు బాటింపక వలసినంత నూనె బీల్చి యంత పెద్దవెలుతు రిచ్చుచున్నది. లేనియంతట దీపము కాంతినీయక నిష్ప్రయోజన మగుచున్నది. అది యాదాయవ్యయములను గూర్చిన యహంభావమును వీడి నిష్కామ క్రియ నొనరించుచున్నది. మనయొక్క బహిరింద్రియములు దీపపువత్తులని భావించినచో నంతరింద్రియములు నూనెయై నిరంతర కృషివలన తేజోరూపమగు నావిరిగా మారి ప్రకాశించుచున్నవి. బహిరింద్రియముల యొక్క గాని యంతరింద్రియముల యొక్క గాని యాదాయ వ్యయములను గమనించినచో మనము నశింతుము. పనియందలి యభిరతియే మనకు గావలసినది.

ఇట్టి యభిరతియే వేదాంతులు కలిగియుండునది. దీనివలననే వారు పరవశత్వము జెందుచుండుట, జయము గాంచుచుండుట, ఆనందమును బొందుచుండుట. మనము సోమరులు కాని, వారు సోమరులు గారు.

ఎట్టి పని చేయవలెను ? ఎట్టి దానిని చేయరాదు ? కొన్ని సమయములందు మన ముద్దేశించిన పని నెఱవేరకుండుటయు ఉద్దేశింపని పని నెరవేరుటయు తటస్థించును. వేకువజామున లేవగా విశ్వ నిర్మాణమును గాంచి దిగ్భ్రమ జెంది కవనము జెప్పజాలియుందుము. ఈశ్వర సాన్నిధ్యమును బొంది సర్వతోముఖ వ్యాపార విమర్శనకు బూనుకొనవలయును. ఇది పరమ రహస్యము. ఇతరుల కిది తెలియదు.

ప్రార్థనాశీలురగు వారే యథాశాసక్తితో, నన్ని పనులను బ్రియత్నింప జాలి యుందురు, అహంభావము మాత్రము వారిని వదలియుండవలెను.

ఒక వంక మధుర గానము వినవలెను, సుందర నాతీమణుల వదనారవిందముల గాంచి మోహభావమును వీడి యుండవలెను. దృఢగాత్రులు బలహీనులకు సాహాయ్య మొసంగుటను తిలకించవలెను. వేయేల? ప్రపంచ వ్యాపారముల నన్నిటి నుపలక్షింపవలెను. ఇంత మాత్రముననే యప్రమేయుని పరిపూర్ణత సమసినదని భ్రమింపక చూచుచుండవలెను. ఇదంతయు పనియే.

వే. వెం.

---

# దైవభక్తుని సాధనములు.

---:-o-:---

భక్తుని జీవితము ధర్మ, సన్మార్గ, సద్గుణ, సుశీలముల కాటపట్టయి పరిమళించుచుండవలెను; అప్పుడే యాతడు పైకేటుల కాన్పించునో లోలోపల గూడ నట్లుండును. అటుల మానవకోటికి గోచరించును. సర్వాంతర్యామి యగు సర్వరక్షకుడు కన్గొనుగాన మనము బాహ్యమున కన్న మిన్నగ నాంతర్యమున శుద్ధినుండవలెను. వేలుపుల వదువున వాని దృష్టిపథంబునందు పరిశుద్ధచిత్తులమై ప్రవర్తింపవలెను. ‹ కృపాతరంగితమతీ! యీరాత్రి తలంపునను, నీ పవిత్రమైన పరిచారకమునకు బాసటజేయుము, ఇందనుక నపవిత్రుడనై యున్న నన్ను ఈదినము నుండి దోషరహితునిగ జేయుము › అని ఆడుటను, మనఃపూర్వకత కలియబెట్టుటను ప్రతి దినము సంకల్పముల మార్చుకొనుచుండవలెను.

మన సంకల్పముల ననుసరించి యాధ్యాత్మిక ఫలము బొంది సంఫుల్ల మనస్కులము గావలెనన్న గడు శ్రద్ధాభక్తులు వహింపవలెను. నిజప్రవర్తకుల యుద్దేశములు వారి జ్ఞాన వివేకములపై నాధారపడియుండక నా సగుణుని కరుణాకటాక్షమును నమ్మికొనియుండును, మనుష్యుడు సంకల్పించిన దైవము పరిష్కరించును.

ఒకానొక ధర్మనిష్ఠాపరత గల కృత్యముచే, వాడుకపడిన సాధకములు నొకానొక సమయమున వదలివేయ బడినను పదపడి యద్దానిని స్వాధీన పఱుచుకొన వీలగును. మందబుద్ధిచేతను నిర్లక్ష్యభావము చేతను దానిని త్యజించిన నయ్యది దైవమునకు నేరము చేయుటయు మనకు ప్రతికూలము జేసికొనుటయు నగును. సర్వశ్రేష్ఠమైనది సాధింపవలెను. అప్పుడు కొన్ని విషయములలో మాత్రము కొలది శ్రమతో తప్పిపోవ వీలగును. అయినను మనము మూఢమైన గమనము సాధించుటయే గాక ముఖ్యముగా మనల బాధించు నాటిని సాధింపవలెను. లోపల, పరిశ్రమతో శోధించి రెండియు బాహ్యమానవుని, ఆంతర్గికమానవుని శుద్ధి జేయవలెను. రెండును దైవభక్తి ధర్మాసక్తుల వృద్ధికి యావశ్యకము.

వరుసగా స్మరింపలేని యెడ ప్రాతఃకాలముననైన లేక సంధ్యాకాలముననైన నట్లు జేయుము. ఉదయకాలమున నీ కార్యమును నిశ్చయపరచుకొనుము. మాటలయందు పనియందు ఆలోచనయందు నీ వెటుల ప్రవర్తించితివో శోధించుకొనుము. ఈకర్జములందు దైవమును, ప్రతివానిని కొన్ని సమయములందు కష్టబెట్టి యుందువు. దుష్టదయ్యము పైబడ నుంకించినప్పుడు మానిసి చాడ్పున నీవు నీకటి దట్టికట్టుము, కామమును కోరికను అణచుము. అప్పుడే నీవు అణగని మనోవికారమును లొంగదీయగలవు. సోమరివై యుండక పఠించుచు, రచించుచు, ప్రార్థించుచు, ఆత్మావలోకనము జేయుచు జీవితమును అమృతమయము జేసికొనుము. దేహపరిశ్రమ వివేక స్వాతంత్ర్యములతో జాగ్రత్తగ సలుపవలెను. ఎల్లరు నొకేవిధమున చేయరాదు.

లోకమునకు జేయు నుపకారము గాక, స్వకీయ కార్యముల తన మందిరమున జేయుట శ్రేయస్కరము, ఐనప్పటికిని జాగ్రత్తగా నుండవలెను. సామాన్యమైన వైనను నిర్లక్ష్యము జేయగూడదు. సంపూర్ణముగ నీ విధాయక కృత్యముల నెరవేర్చుకొనిన తరువాత కాలమున్న నీ యిచ్ఛవచ్చిన మార్గము నవలంబింపుము. ఎల్లరు నొకే యాధ్యాత్మిక శక్తి నుపయోగింప వీలులేదు. ఒండొకటి యొక్కనికి యుపయోగించును. కాలముల ననుసరించి సాధకములు మార్పు జెందవలసియుండును. ఒక్కొక్క తరి కొన్ని సాధకములు నిష్ఫలములగును. కొన్ని పనులుండు దినములలో పనికివచ్చును. మఱికొన్ని పవిత్రదినములలో ఫలమిచ్చును. మనోవికారములకు లోనైయున్న కాలమున కొన్ని సాధనలు కావలసియుండును. మఱికొన్ని ప్రశాంత చిత్తులమై యుండుతఱి ఉపకరించును. చింతాక్రాంతులమై యున్నప్పుడు కొన్ని కోరదగును. వేరైనవి అమృత నికేతనుడగు అఘటన ఘటనాసమర్థుని పొందుచున్నప్పుడానందము చేకూర్చును.

పండుగ దినములలో కొన్ని మంచి అభ్యాసముల నారంభింపవలెను. మహాత్ముల ప్రార్థనలు మనఃపూర్వకముగ సలుపవలెను. రెండు పవిత్రదినముల మధ్య యొక గొప్ప కర్జము సాధింపవలెను. అయ్యది మన మీ లోకమును బాసినను శాశ్వతమైన విందు పొందజేయునటు లుండవలెను. మనము చేయు పవిత్ర కార్యములను పరమాత్మచే బహూకరింపబడు నటుల పవిత్ర దివసములలో మనల నాయత్తపఱచుకొని మిక్కుటమగు భక్తి గలిగి నియమముల నిర్వహించి కడు జాగ్రత్తతో దైవమును సేవింపవలెను.

ప్రతి నిమేషమందును మనము ప్రయాణమునకు సిద్ధముగ నుండవలెను. ,, ఏ సేవకుడు ఆ సర్వేశ్వరుడు చనుదెంచినప్పు మేలుకొని యుండునో వానిని యా నిర్గుణుడు సర్వలోకములపై పాలకునిగ జేయును ’’ అని యొక్క సుజ్ఞాని ఆడెను.

ఓమ్ ఏకమేవా ద్వితీయమ్.

న. వె. రత్నం,

---

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, అక్టోబరు, ౧, ౧౯౨౧.

## గాంధి మహాత్ముని ఉపదేశము.

—————ooo—————

బాహ్య సృష్టియందు భౌతిక నియమములు గాంచుచున్నాము. సూర్యుడు క్రమము తప్పక యుదయించి యస్తమించును. సమస్త గోళములు నియమానుసారము తమ గతులందు చరించును. వాయువు, అగ్ని, జలము నిర్ణీత పద్ధతిని తమతమ ధర్మముల నెరవేర్చును. భూమి సకల పదార్థములను ఒక మహా నియమము ననుసరించి తన వైపునకు లాగి యుండును. జగత్తులో గానబడు నియమములన్నియు దుర్లంఘ్యములు. వానిని గుర్తెరిగి జాగ్రత్తగ మెలగుట వలన మానవులకు భౌతికాభివృద్ధియు, సౌఖ్యమును చేకూరును. వానిని గమనింపక తద్వ్యతిరేకముగ వర్తించు జనులు ప్రపంచ సంబంధముగ దుర్గతిని, దుఃఖమును పొందుదురు. పగలు పాటుపడ నేర్వనివాడు తనకొరకు రాత్రులందు వెలుగు రమ్మని యెంత మొరలిడినను వ్యర్థము. ఒకడు నిప్పులో చెయ్యిపెట్టి చల్లగా నుండుమని యెంత కొట్టుకొనినను నిష్ప్రయోజనము. భౌతిక ప్రపంచమునందు మనము మరియొక విషయమును కూడ స్పష్టముగ చూచుచున్నాము. ఎట్టి కార్యము చేయుదుమో, తదనుగుణమగు ఫలమె మనకు లభించును. ఎంత కష్టపడిన, అంత ఫలము కలుగును. మనము గచ్చగింజ పాతిన, కాకరతీగ బయలుదేరదు. గోళ్లు గిల్లుకొనుచు కూర్చుండిన, తినుటకు తిండి దొరకదు. భౌతిక ప్రపంచమంతయు నియమబద్ధము. భౌతికాభ్యున్నతి వాంఛించు వారెల్లరు భౌతిక నియమములు జవదాటక యనుసరింపవలెను.

భౌతిక జగత్తులో వలె ఆధ్యాత్మిక జగత్తులోను కొన్ని నియమములు గలవు. భౌతిగ జగత్తు ఎంత యథార్థమో ఆధ్యాత్మిక జగత్తును అంత యథార్థమె యని గుర్తెరింగిన వారు భౌతిక జగత్తునందున్న అనతిక్రమణీయ నియమములవంటి నియమములు ఆధ్యాత్మిక జగత్తునందును గలవని తెలిసికొనుచున్నారు. పరమేశ్వరాధీనమయిన సమస్త సృష్టిక్రమము ఆయన యిచ్ఛానుసారము జరుగును. ఆయన యిచ్ఛయె విశ్వమునందంతటను వివిధ నియమముల రూపమున నున్నది. పశ్చాత్తాపము స్వర్గ ద్వారమును తెరచు తాళము చెవి; పిలుచు వారికి ఈశ్వరుడు పలుకును; ప్రార్థించువారు ఆత్మబలము బడయుదురు; ధనమును గొల్చువారు దైవమును గొలువ జాలరు; పరులకు మన మెట్టి గతి కలిగింతుమో మన కట్టి గతి కలుగును; ప్రేమ క్రోధమును జయించును—మొదలగు నిట్టి ధర్మ నియమములు ఆధ్యాత్మి జగత్తున జీవించిన సాధుపుంగవులు దానియందు గలవని ప్రకటించిరి. ఆధ్యాత్మిక జీవనము గడపుటకు మానవుడు ఉద్దేశింపబడెను. ఆధ్యాత్మిక నియమముల ననుసరించి జీవితము దిద్దుకొనుట వానికి విధాయకము. గృహ కృత్యములందు, సాంఘిక విధులందు, రాజకీయ కర్తవ్యములందు వాడు ఆధ్యాత్మిక ధర్మనియమములు పాలించినప్పుడె మానవనామమున కర్హుడు.

రామమోహనుని వలె అన్ని విషయములందు కృషిసలుపు శక్తి సామాన్యముగ అందరికి నుండదు. కాని ఏ శాఖయందు ప్రత్యేకముగ పాటుపడ ప్రారంభించినను, అన్ని శాఖలందు ధర్మానుగుణమగు వర్తనము కలిగియుండుట చేతనె మనము సర్వతోముఖమగు నుత్తమ జీవితము గలవారము కాగలము. మత సాంఘిక విషయములందు ప్రత్యేకముగ కృషి సలిపియు, పండిత శివనాథశాస్త్రి తన జీవితము అన్ని శాఖలందు ఆదర్శప్రాయముగ నుంచుకొనెనని ప్రఖ్యాతి గాంచెను. అటులనె గాంధిమహాత్ముడు రాజకీయ విషయములందు ముఖ్యముగ పాటుబడుచున్నను సర్వ విషయములందును మార్గదర్శకుడగు వర్తనము కలిగి యావత్ప్రపంచము యొక్క మన్ననను పాత్రుడాయెను. ఉన్నతమగు ఆధ్యాత్మిక నియమముల యావజ్జీవితములో పాలించు వారెల్లరు ఏయే విషయములందు ప్రత్యేకముగ పాటుపడినను భక్త వరేణ్యులె. రాజకీయ క్షేత్రమున తీవ్రాందోళనము జరపుచున్నాడను కారణమున గాంధి మహాత్ముని అనేకులు కొని .

యూడు చుండవచ్చును. మా కా కారణమున ఆతడు గౌరవ భాజను డగుటలేదు. ఆతని సమగ్ర జీవితము ధర్మబద్ధమయి యున్నదను కారణము చేతనే మే మాతనిని స్తుతించుచున్నాము, నమస్కరించు చున్నాము. గాంధి మహాత్ముడు ధర్మసూత్రములను గ్రహించెను. వాని ననుసరించి రాజకీయ సమస్య పరిష్కరింప నుద్యమించెను. అది గమనింపని యాతని యనుచరులు గొప్ప మోసమున పడుచున్నారని తలంచెదము. శాంతము, అహింస, పారిశుద్ధ్యము, న్యాయము మున్నగు విషయములకు ఆత డెంత ప్రాముఖ్యత నిచ్చుచున్నది మనము బాగుగ నెరుగవలెను. వానిని గూర్చి యాత డూరక బైటికి చెప్పుటలేదు. తాను ఏది లక్ష్యముగ చూపుచున్నాడో ఆ స్వరాజ్యము వానిని దేశీయులనుసరించి నప్పుడే రాగలదని మాటిమాటికి తెలుపుచున్నాడు. న్యాయ వర్తనమును గురించి యిటీవల చెన్నపురియందు మరల నీ తీరున నుపదేశించెను.

“జలియను వాలాబాగులో మనము న్యూనత నొందితి మనియు క్రూరముగ ననాదరించబడినార మనియు ఎఱింగితిమేని మనము పంచమసోదరులను చక్కగ ఆదరించవలయును. అట్లు[illegible] పంచమ సోదరులను నీచముగ జూడమేని స్వరాజ్యమును అచిరకాలములోనే పడయగలము. చాలకాలము పట్టదు. ఘోరమగు ఈ జాతి విభేదము లంతరించిన గాని హైందవుల మగు మనకు ఈ ప్రపంచమున సౌఖ్యముండదు. కష్టముల పాలైన ఈ దురదృష్టభూమి సౌఖ్యమును గాంచనేరదు.”

న్యాయదృష్టియున నట్టిది. ఇతరులు అన్యాయ చేయు చున్నారని చెప్పగలవారు తాము ముందుగ అన్యాయ ప్రవర్తకులుగా నుండగూడదు. ఇతర ధర్మములను గూర్చి గాంధి మహాత్ముని యభిప్రాయములు వ్రాయుట యనావశ్యకము. ఆతని ప్రసంగములు వినువారు, చదువువారు వాని నన్నిటి విషయమై యాతడు ఎంత పట్టుదల చూపునది తెలిసికొన గలరు. ప్రతి సందర్భమునందు మన మాతనితో పూర్తిగ నేకీభవింప కున్నను, ఆతడు ఉన్నత ధర్మనియమము లనుసరించి జీవితము గడపుచు మార్గప్రదర్శకుడుగ నున్నాడని అంగీకరింపక తప్పదు. మనము ఇతరుల యెడ నెట్లు వర్తించుచున్నామో పరీక్షించుకొని మన జీవితము నున్నత పరచుకొనుట మన కర్తవ్యము. మన మా విషయమున శ్రద్ధవహించిన పిమ్మట ఇతరుల వర్తనమును విమర్శించి సవరించుటకు మన కర్హతయు శక్తియు గలుగును. ఆత్మ పరిశోధన, ఆత్మ శిక్షణము, ఆత్మోన్నతి మన విధులని గాంధి మహాత్ముడు తెలుపుచున్నాడు. విశాల విశ్వమునందు గల సమస్త మానవులు ఏక సూత్రమున గుచ్చబడిన పూసలవలె పరస్పర సంబంధము గలిగియున్నారు. ఒకనియందు ధర్మాగ్ని వెలిగిన అది ఇతరులందు పరివర్తనము తప్పక కలిగించును: తల్లియొక్క వాత్సల్యము అవిధేయ పుత్రునియందు ధర్మబుద్ధి కలిగింపక పోవుట లేదు. మనము ప్రేమ స్వభావులమై అహింసా పరులమై అవసరమైన త్యాగము పూర్తిగ చేయ గలిగినచో, పరుల క్రౌర్యము, దౌర్జన్యము రూపుమాయును. ఈ యుత్తమ ధర్మ సూత్రానుసారము రాజకీయ విషయమునను మెలగవలయునని గాంధి మహాత్ముడు తోడి దేశీయుల కుపదేశించుచున్నాడు. ధర్మము కొరకు బలియగు వారి రక్త బిందువులె ధర్మ రాజ్యమునకు బీజములు. రాజకీయ జీవనమును ధర్మానుగుణముగ పరిణామము నొందింపబూని గాంధి మహాత్ముడు భారతవర్షమునకే గాక లోకమున కంతకు పూజ్యుడగుచున్నాడు. పూలతోటకు పాములు, జెర్రులు, ఆకర్షింపబడినప్పుడు అది నిరుపయోగ మగు రీతిని బ్రాహ్మసమాజము అయోగ్యులగు వారికి తావలమై దాని ప్రయోజనమునకు భంగము కలుగుచున్నదని వెనుక నొక మిత్రుడు మాతో ననెను. అటులనె గాంధి మహాత్ముని యనుచరులనుకొనుచు అతని యుద్దేశములకు విరుద్ధముగ చరించువారు ఆతని యుద్యమమునకు గొప్ప హాని తెచ్చెదరు. వారినిబట్టి గాంధి మహాత్ముని యుద్దేశములను శంకించుట పాడిగాదు. వారలను ఆతడె మందలించుచున్నాడు. రాజకీయ రంగమును నయ వర్తనము చేతను, బలిదానము చేతను, పవిత్రము చేయుడనియె స్వదేశీయులకు ఆతడు చేయు ఉపదేశమంతయు నని గ్రహింతుము గాక!

## ధర్మసాధనీ కార్యాలయము.

ధర్మసాధనీ కార్యాలయమును మెయిన్‌రోడ్డు మీద నున్న శ్రీ నాళం రామలింగయ్యగారి గృహములలో నొక దానిలోనికి రెండు మూడు రోజులలో మార్చుచున్నాము. మా ముద్రాలయమునకు అచ్చు పనుల నిమిత్తము వచ్చువారిక అచ్చటికే రా ప్రార్థితులు.

ముద్రాయంత్రము, ఇతర సామానులు తిరిగి యమర్చుటకు కొద్ది దినములు పట్టును. మరియు దసరా పండుగదినములు వచ్చుచున్నవి. కావున రాబో ధర్మసాధన సంచిక ప్రకటింప జాలమని విన్నవించుచున్నాము.

సంపాదకుడు.

## పంచములు, వేశ్యలు.

బరంపురములో నిటీవల సమావేశమయిన ఆంధ్ర రాష్ట్రీయ మహాసభయొక్క అధ్యక్షులు శ్రీ భోగరాజు, పట్టాభి సీతారామయ్య బి. ఏ; ఎమ్. బి. సి. ఎమ్ గారి ప్రసంగములోని భాగము:—

పొలములోని దుబ్బు, కంచె, కట్ర తీసివేసిన తరువాత వ్యవసాయమునకు పూనుకొన్నాము. దొడ్డ్లో ప్రత్తి మొక్క వేసికొన్నాము. సావటిలో రాటము పెట్టుకొన్నాము. వాకిటిలో మగ్గము నిర్మించినాము. మనకు కావలసిన సాధన బలమును, అర్థబలమును చేకూర్చుకొన్నాము. దొరతనమువారి ప్రతిష్టను ఛేదించునట్టి యుద్యమమును బయలు దేర దీసినాము. వెడ్జివుడ్డుగారు జెప్పినట్లు దొరతనమువారి రాజ్యాంగయంత్ర నిర్మాణ మంతయు ఊగులాడుచున్నది. ప్రజలకును ప్రభుత్వము వారికిని, మద్యపాన నిషేధమును బోధించినాము. కాని ఇంకను మనము నెరవేర్చ వలసిన కర్తవ్యములు రెండు గలవు. అవి మన వేశ్యాసోదరి పంచమ సోదరులకు వర్తించినవి. ఇందులో పంచముల విషయమై చాలామంది నొక్కి చెప్పుచునే యున్నారు. ఈ విషయమై మనకు గలిగే ప్రతిఘటన మింతంత యని చెప్ప వీలులేదు. అదికూడ తగ్గిపోవుచున్నది. పంచముని యొక్క నిష్కృత, కేవలము సాంఘిక మత సంబధమైనదే కాదు. ఆర్థిక సంబంధమైనది కూడ. అట్టివారికి రాటము, మగ్గము, కేవలము భగవద్ప్రసాదముగా పరిణమించును. కాబట్టి, పంచమ బాలురకు నేత నేర్పుటకును, పంచమ నేతగాండ్ర కూటములను స్థాపించుటకును, మన నిధిని వినియోగింప వలెను.

ఇక వేశ్యా సంస్కరణమును గూర్చి మీ రెరుగనిది లేదు. ఈ కులము ప్రత్యేకముగ దక్షిణ దేశమునకు నిగూఢమైనది. వేశ్యలు దైవ కార్యములలో భాగముగ చిక్కుకొని యుండుట మతమునకును సంఘమునకును చేటు. ఆ సాంఘిక లిప్తము ఆత్మ సంస్కారమునకు బూనికొని నారు. ఇది యెంతయు సంస్తవనీయము. వివాహము చేసుకొను వేశ్యల విద్యా ప్రబోధమునకు ప్రత్యేక ఆశ్రయములను శరణాలయములను స్థాపించుట అత్యావశ్యకము. ఇంతవరకు అనగా ముప్పది సంవత్సరముల బట్టి వేశ్యాప్రతికూలోద్యమమునందు మనము పాటుబడు చున్నాము. నిజముగా మనకు కావలసినది వేశ్యాను కూలోద్యమము, శరణాలయ స్థాపనము, విద్యా సంరక్షణము, అవినీతి విసర్జనము, వివాహ ప్రోత్సాహము. ఎక్కడనో యొక పిఠాపురం మహారాజుగారి విషయమై యౌదార్యము జూపిన జాలదు. ఆ కులములో ఆత్మగౌరవము పెరుగవలెను. ఇతరకులము లీ విషయమై బాధ్యత వహించవలెను. ఈ సమస్య కేవలము వేశ్యలకే వర్తించినదని భావించుట తప్పు. ఇయ్యది స్త్రీలోకమున కంతకు సంబంధించిన మహద్విషయము.

---

## సువర్ణ పతకములు.

ఆంధ్రవిద్యార్థి మాసపత్రికయందు బ్రచురింపబడు వ్యాసములలో సంవత్సరమునకు నాలెంటికి తక్కువ గాక పంపువారిలో నిరువురకు విలువగల రెండు సువర్ణ పతకములు బహుమతిగా నొసంగబడును. రెండు వ్యాసములు పంపువారికి రజితపతక మొకటి నంప బడును,

నియమములు.

౧ - విలేఖకుడు పత్రికకు సంవత్సరమునకు రెండు రూపాయలు చెల్లించి, చందాదారుడుగా నుండవలయును.

౨ ఈ బహుమతి నందుటకు విద్యార్థులే గాక తదితరులు సైత మర్హులే.

౩ వ్యాసము ఏ విషయముపై నైనను వ్రాయవచ్చును గాని మూడు పుటలు (ఫూల్ స్కేపు) మించకూడదు.

౪ సంపాదకీయ వర్గము వారి తీర్మానముపై బహుమతు లొసగబడును.

సంపాదకుడు:—

కైప- సుబ్రహ్మణ్య శర్మ, ఏ. యం. ఏ. సి.
అనంతపురము.

---

**Engineering Institute, Ellore.**

ఇంజనియరింగు స్కూలు, ఏలూరు.

అక్టోబరు ౧ తారీఖున స్థాపింపబడును. ఇందులో చదువగోరు వారు రూల్సు (prospectus) కొరకు డి. వి. కృష్ణయ్య, సూపరింటెండెంటుకు, వ్రాయవలయును.

D. V. Krishnayya,
Suparintendent.




## ఫౌంటెన్ కలము.

| | | | |
|---|---|---|---|
| 1. ''బ్లాకు బర్డు'' ఫౌంటెన్ పేనా, | 12 ct బంగారు పాళీతో | రు. | 2-10-0 |
| 2. ''హార్డు వేరు'' ,, | 14 ct ,, | | 2- 8-0 |
| 3. ''శ్వాన్'' ,, | 14 ct బంగారు పాళీతో కలది. ప్రశస్తమైనది | | 5- 0-0 |
| 4. ''వాటరుమెన్ ఐడియల్'' ఫౌంటెన్ పేనా 14 క్యారట్ల బంగారు పాళీ కలది, మిక్కిలి నాణ్యము | | | 7- 0-0 |
| 5. ''ప్రిమియరు'' ,, | 14 ct బంగారు పాళీతో ,, | | 5- 0-0 |

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరిశోధించి చూచిన పిమ్మటనే పార్శిలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. వలయువారు ఈక్రింది అడ్రెసుకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపెట్టె నెం. **29**, కాకినాడ.



## కేసరి—రత్నత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్ట కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్య సమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.



# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.


38. శీతభేది రక్తభేదికి మందు:—రక్తభేదులకు శ్రేష్ఠమగు ఔషధము. ఉత్తర విరేచనములకు వాడవచ్చును. డబ్బి 1 కి 1 రూపాయ, వి. పి. చార్జి 6 డబ్బిలకు 8 అ. ప్రత్యేకము.

39. విష్ణుతిల:—ఏటువంటి తలనొప్పులకున్ను, వొళ్ళునొప్పి, మెడనొప్పి, పక్కనొప్పులు, చేతులు కాళ్ళు నొప్పులు, మరిన్ని దేహములో కలిగేటటువంటి యే నొప్పులకును ఈమందు సిద్ధౌషధము. రెండు లేక మూడు చుక్కలు వుద్దిన తత్క్షణం స్వస్తమగును. ఇదిగాక తేలు, నండ్రిగబ్బలు, విషపురుగులు కరచిన ఈ మందును పై చెప్పిన ప్రకారం కరచినతావున తోమిన యెడల సౌఖ్యమౌను. సీసా 1 కి అణాలు 8, వి. పి. ఖర్చులు ఒకటి మొదలు 6 సీసాలవరకు అణాలు 8 ప్రత్యేకము.

40. సుకుమారతిల:—మొగతనము వల్ల కలిగెడు సర్వనొప్పులు, నరము బెనకడం, మొదలగునవి పోగొట్టి మొగతనమువల్ల కలిగిన బలహీనము లన్నిటిని స్వస్తపరచగలదు. వెల సీసా 1 కి రూపాయ 1, వి. పి. చార్జి ఒకటిమొదలు 6 సీసాల వరకు 8 అణాలు ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి. చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

## అమృతాంజనము.

సుందరమైన **1921** ఉపయోగమైన

### క్రొత్త క్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనే వ్రాసికొనవలయును.

| లోమర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

### అమృతాంజనము డిపో,

౧౦౯, ఫ్రేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదరాసు.

## ఇది చూడవద్దు
## చూచినచో మరువవద్దు

వైద్యరత్న పండిత

### డి. గోపాలాచార్యులుగారి

### ఇన్ఫ్లుయెన్జా

### కలరా ప్లేగు

వ్యాధులకు జగత్ప్రసిద్ధి చెందిన

### ఆయుర్వేద దివ్యౌషధములు

మా కలరా, ప్లేగుమందులకు

ముఖ్యప్రాశస్త్యము

20 సంవత్సరములుగ [illegible], బర్మా, సిలోను, ఏడెను మొదలగు [illegible] వేల ప్రాణములను, కలరా [illegible]

### కాపాడుటయే

కలరా శెట్టు 1-కి రు 1-2-0

ప్లేగు శెట్టు 1-కి రు 2-2-0

ఇన్ఫ్లుయెన్జా శెట్టు 1-కి రు 1-12-0

క్యాటలాగు ఉచితము. ప్యాకింగు పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

### ఆయుర్వేదాశ్రమం,

41 ఆచారప్పన్ వీధి, జి. టి. మదరాసు.


**Reg. No. M. 1094.**
**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.

To M. R. Ry. V. P. *Rs.* *As.*

61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School

# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮.
సంచిక ౪౦.

కాకినాడ:—శనివారము, అక్టోబరు, ౧, ౧౯౨౧.

చందా సం॥ రు 3.
విడిసంచిక అ ౧.

## ఓమ్.

పతితపావన దర్శన భాగ్య మొదవ
బాల్య మాదిగ నే యత్న పడితిగాని
తదనుగుణ్యముగా కార్యతత్పరతను
జూపలేనైతి ఇట్టిది సైంప నగునె?
మూఢ్యమున మునిగి యుండిన మానవులకు
బోధ సేయుటకై పోతిస బుధులు నన్నుఁ
దిట్టకుందురె? యిట్టిదె దిట్టతనము?
పట్టె యూఘుఁడు గాదె నా యట్టివాఁడు
తిండి తీర్థము లేకుండ మాడినట్టి
ప్రజలగాంచితి నాయొక్క ప్రజ్ఞ యేమొ
డబ్బు సుంతేని యీయక తరలి బాధి
తులను జూచి నాకండ్లు తూట్లుపడవె?
రోగములవల్ల దుఃఖించు, రోగసమితిఁ
గాంచి బాధల పోగొట్టఁ గడఁగ నైతి!
గడుసు వాఁడను నామనసు కరుగఁ బోదు
ప్రజ్ఞ గలిగిన దానికి ఫలిత మిదియె
తోడివారలఁ జూచి చేదో డొసంగి
సకల సత్కారముల నేను జక్కపెట్ట
బోక కొంపలఁ గూల్చెడి బుద్ధి జూపి
పతితుఁ డైతిని గతియేమి పరమ పురష?
సహజ కరుణా కటాక్ష వీక్షణము బరపి
~~నన్ను~~ బ్రోవుము దేవ నిక్క సన్నుతింతు.

వే. వెం.

---

## నీవే గతివి.

గజరాజు మదిలోన గర్వించి మిక్కిలి
మకరిచే పట్టుబడ మరి యీశు గొల్వకయె
తనబలమె నమ్ముకొని తగిన ప్రాణిక తోడ
పోరాటమును సల్పె పెద్ద కాలమున
ఆ తీరుననె మనము ఆపదల చిక్కగనె
ఈశు మది నెంచకయె యెన్నియో యత్నములొ
సల్పుదము సఫలతను చక్కగా బడయకయె
తుదకు మన ప్రభు చెంత తప్పని రీతిగా,
"కరిరాజు బలముడిగి గర్వంబు విడనాడి
"నీవె గతి యనుచును" నీరస వదనుడై
ప్రార్థించి పిలువంగ ప్రేమతో నీశ్వరుడు
సరసుడై యాలించి శీఘ్రముగ నేతెంచి
మకరంబు తల ద్రుంచి మోక్ష మిచ్చిన రీతి"
మనుజ మాత్రులమగు మన మా విధంబుగనె
మదిలోన గర్వించి మన స్నేహితుల నమ్మి
విశ్వవిభుడై నట్టి విశ్వేశ్వరుని మరచి
వివిధ ప్రయత్నములలో విఫలత నొందంగ
విధిలేక మన మిక వినయముతో నీశ్వరుని
వెదకుటకు బూనగా వేడ్కతో నాతడు
వెనువెంట నుండియే వివిధరీతుల మనల
కాపాడి రక్షించు కరుణతో నాలించి
మన మొఱ లాలించి మనల మన్నించును
కావున మన మెపుడు గర్వమును విడనాడి
ప్రభుడైన ఈశ్వరుని పాదముల బట్టికొని
పామరత్వము మాని పాడంగ నాతడు
మన పాశముల ద్రుంచి మోక్షంబు నిచ్చును.

ఇ. సు. కృ.

---

# హిందూమతము—విరక్తి.

## (Swami Rama Thirta's secret of success.)

—:-o-:—

శ్రద్ధతోను పూనికతోను అక్కరతోను భయముతోను జేసిన పనివలన జయము గలుగుననుట యందఱికి దెలిసిన విషయము. ఒక నిమేషమును వృథా పోగొట్టక నిత్యము కృషి సలుపవలయును. సోమరితనము జంకు గొంకు అనుమానము మనల నావేశించెనేని మనము గెలువలేము. జయాపజయముల స్థితి యిట్లుండ విరాగులు సోమరులనియు పని లేక తిరుగువారనియు వారి చర్యలు సహింపరానివనియు వారి యాత్మజ్ఞానము అవివేకము వలన కలిగినదనియు కొందఱు ప్రశ్నింతురు. విమర్శనమునకై బూనుకొందము.

మన యాత్మశక్తిని విజృంభింపజేయుట పని యందుము. ఒక కార్యమున నిమగ్నులమై యావచ్ఛక్తులను వినియోగించి యత్యంతోత్సాహముతో నుండగా కొన్ని సమయములందు మైమరపు కలుగును. వేదాంతులు ప్రపంచేచ్ఛలను వదలి పరమార్థమును గోరి లోక ప్రబోధనము కొఱకో ఆత్మ ప్రబోధనము కొఱకో మఱి యేదేని యొక గొప్ప ప్రయోజనము కొఱకో యాలోచనలో దగిలి సర్వస్వమును మఱచియుందురు. నశ్వరములగు సుఖములు వారి యుద్దేశ్యమును జెడగొట్టవు. పట్టువలువలు లేకపోవుటచే వారికి హీనత రాదు. వారి కోరిక చాల గూఢమయినది. కొన్ని సమయములందు విచారించి విచారించి పరవశులగుదురు. పరవశత్వము వలన వారి యత్నము చెదరియుండలేదు. వారు చేయునది బయటి వారికి తెలియదు. వారు సుఖ సుషుప్తియందు జేలిరని భావించిరి. అంత మాత్రముచే వారు పని యెఱుగని సోమరులని మనము తలంపనగునా ? మనము యోచించు శక్తి చాలదు. రక్తియొక్క యుత్కృష్టత విరక్తియైనది కాని రక్తి లేకపోవుట గాదు. వారికి పనియందాసక్తి కలదు. మనకన్న యెన్నియో మడుంగు లధికముగా లోక కల్యాణము కొఱకు చేయవలసిన పద్ధతులందు కృషి చేయుచుందురు. కావున పనిలేని వారని యూరక వారిని నిందింపదగదు.

రణరంగమున వీరోద్రేకము చేత నొడలు మఱచి యుద్ధమునకై గడంగి యుండుట యందు రక్తి విజృంభించినది గదా ?

ఆకసమునందు ఒకానొకప్పుడు వివిధరంగులచే నొప్పుచు ధనుస్సును బోలి యొక యాకృతి గాన్పించును. దానియందు నీటి బిందువుల చేరిక గలదు. ఒక కణమును బరీక్షించి నానారంగులు దెలియకుండుటచే దానిని నాస్తికమని మన మూహించి యాకృతి లేకపోయెనని యూహింతుమా ? ఇచ్చట పనివలన నేమి తేలినది ? రక్తియొక్క యుత్కృష్టత విరక్తియయ్యె గదా ?

మనము పని చేయుచున్నాము గదా యని యహంభావమును దెచ్చుకొనజనదు. అహంభావ ముండిన మనము తప్పక నశింతుము.

కవీశ్వరుడు కలమును జేత బెట్టుకొని వ్రాయవలెనని యొక పనిగా కూర్చొనినచో నిష్ఫలారంభుడగుచున్నాడు. తన్ను దామఱచియున్న కొన్ని సమయములందు కలమును జేత బెట్టుకొనకపోయినను [sic: నప్పటికి] గూడ వాగ్ధారలు ప్రవాహములై దొరలి వచ్చుచుండుట లేదా ? పని చేయుచున్నామను కోరికను వదలవలెను.

గణితశాస్త్రజ్ఞుని యనుభవమును బట్టి చూడగా లెక్కల వేయుచున్నానను జ్ఞానము నశించినప్పుడు వాడు లెక్కలను వేయగలిగి యున్నాడట.

అహంభావమును వదలి యీశ్వరుడు వేరు తాను వేరని యు కోరిక లేక భగవంతుని ధ్యానించుచు నతని ప్రేమరసమును గోరి చిత్తము నర్పించి సందర్శనము బడసినచో నతడు సంతాపముల దీర్చి సన్నిధి నుంచికొని కౌగిటను నిచ్చి ఆనందాంబుధి నోలలాడ జేయును. రిత్త కోరికల చేత "ఇది నేను చేయుచున్నాను ఈపని నాచే చేయబడినది" యని తలంచుచుండుటచే పనికిమాలిన వార మగుదుము.

అడవులకు బోయి యుగ్రతపము గావింపబడ నక్కఱలేదు. సౌహార్దబుద్ధితో వర్తించి పనియందు కౌశలమును అభిరతిని యత్యాశక్తిని జూపి ధర్మ నిర్వహణమునకై గడగి యుండువలన గలిగెడి యానందమున బరవశులమై పరమపిత కైంకర్యమునం దుండుమేని చాలును. ఇదియే కోరదగినది. దీనిమూలముననే యీశ్వర సాక్షాత్కారమును బొందుదుము.

ఒక దీపము ప్రకాశముగా వెలుగుచున్నది యనుకొందము. మండుచున్న వత్తి వ్యయము కొఱకు బాటింపక వలసినంత నూనె బీల్చి యంత పెద్ద వెలుతు రిచ్చుచున్నది. లేనియంతట దీపము కాంతినీయక నిష్ప్రయోజన మగుచున్నది. అది యాదాయవ్యయములను గూర్చిన యహంభావమును వీడి నిష్కామ క్రియ నొనరించుచున్నది. మనయొక్క బహిరింద్రియములు దీపపువత్తులని భావించినచో నంతరింద్రియములు నూనెయై నిరంతర కృషివలన తేజోరూపముగ నావిరిగా మారి ప్రకాశించుచున్నవి. బహిరింద్రియముల యొక్క గాని యంతరింద్రియముల యొక్క గాని యాదాయ వ్యయములను గమనించినచో మనము నశింతుము. పనియందలి యభిరతియే మనకు గావలసినది.

ఇట్టి యభిరతియే వేదాంతులు కలిగియుండునది. దీనివలననే వారు పరవశత్వము జెందుచుండుట, జయము గాంచుచుండుట, ఆనందమును బొందుచుండుట. మనము సోమరులు కాని, వారు సోమరులు గారు.

ఎట్టి పని చేయవలెను ? ఎట్టి దానిని చేయరాదు ? కొన్ని సమయములందు మన ముద్దేశించిన పని నెరవేరకుండుటయు ఉద్దేశింపని పని నెరవేరుటయు తటస్థించును. వేనవజాముల లేవగా విశ్వ నిర్మాణమును గాంచి దిగ్భ్రమ జెంది కవనము జెప్పజాలియుందుము. ఈశ్వర సాన్నిధ్యమును బొంది సర్వతోముఖ వ్యాపార విమర్శనకు బూనుకొనవలయును. ఇది పరమ రహస్యము. ఇతరుల కిది తెలియదు.

ప్రార్థనాశీలురగు వారే యథాశక్తితో నన్నిపనులను బ్రయత్నింప జాలి యుందురు. అహంభావము మాత్రము వారిని వదలియుండవలెను.

ఒక వంక మధుర గానము వినవలెను, సుందర బాలికల వదనారవిందముల గాంచి మోహభావమును వీడి మురియవలెను. దృఢగాత్రులు బలహీనులకు సాహాయ్య మొనరించుటను తిలకించవలెను. వేయేల? ప్రపంచ వ్యాపారముల నన్నిటి నుపలక్షింపవలెను. ఇంత మాత్రముననే యప్రమేయుని పరిపూర్ణత నమసిన దని భ్రమింపక చూచుచుండవలెను. ఇదంతయు పనియే.

వే. వెం.

---

# దైవభక్తుని సాధనములు.

—:-o-:—

భక్తుని జీవితము ధర్మ, సన్మార్గ, సద్గుణ, సుశీలముల కోటపట్టయి పరిమళించుచుండవలెను; అప్పుడే యాతడు పైకెటుల కాన్పించునో లోలోపల గూడ నట్లుండును. అటుల మానవకోటికి గోచరించును. సర్వాంతర్యామి యగు సర్వరక్షకుడు కన్గొను గాన మనము బాహ్యమున కన్న మిన్నగ నాంతర్యమున శుద్ధిగనుండవలెను. వేలుపుల పదువున వాని దృష్టిపథంబునందు పరిశుద్ధచిత్తులమై ప్రవర్తింపవలెను. 'కృపాతరంగితమతీ! యీ క్రొత్త తలంపునను, నీ పవిత్రమైన పరిచారకమునకు బాసటజేయుము. ఇంతదనుక నపవిత్రుడనై యున్న నన్ను ఈదినము నుండి దోషరహితునిగ జేయుము' అని అడుగుచు, మనఃపూర్వకత కలియబెట్టుచు ప్రతి దినము సంకల్పముల మార్చుకొనుచుండవలెను.

మన సంకల్పముల ననుసరించి యాధ్యాత్మిక ఫలము బొందిన సంఫుల్ల మనస్కులము గావలెనన్న గడు శ్రద్ధాభక్తులు వహింపవలెను. నిజప్రవర్తనల యుద్దేశములు వారి జ్ఞాన వివేకములపై నాధారపడియుండక నా సగుణుని కరుణాకటాక్షమును నమ్మికొనియుండును. మనుష్యుడు సంకల్పించిన దైవము పరిష్కరించును.

ఒక ధర్మనిష్ఠాపరత గల కృత్యముచే, వాంఛకపడిన సాధకములు నొకానొక సమయమున వదలివేయ బడినను పడపడి యద్దానిని స్వాధీన పఱచుకొన వీలగును. మందబుద్ధిచేతను నిర్లక్ష్యభావము చేతను దానిని త్యజించిన నయ్యది దైవమునకు నేరము చేయుటయు మనకు ప్రతికూలము జేసికొనుటయు నగును. సర్వశ్రేష్ఠమైనది సాధింపవలెను. అప్పుడు కొన్ని విషయములలో మాత్రము కొలది శ్రమతో తప్పిపోవ వీలగును. అయినను మనము రూఢియైన గమనము సాధించుటయే గాక ముఖ్యముగా మనల బాధించు వాటిని సాధింపవలెను. లోపల, పరిశ్రమతో శోధించి వెండియు బాహ్యమానవుని, ఆంతర్గికమానవుని శుద్ధి జేయవలెను. రెండును దైవభక్తి ధర్మాసక్తుల వృద్ధికి యావశ్యకము.

వరుసగా స్మరింపలేని యెడ ప్రాతఃకాలముననైన లేక సంధ్యాకాలముననైన నట్లు జేయుము. ఉదయకాలమున నీ కార్యమును నిశ్చయపరచుకొనుము. మాటలయందు పనియందు ఆలోచనయందు నీ వెటుల ప్రవర్తించితివో శోధించుకొనుము. ఈకర్జములందు దైవమును, ప్రతివానిని కొన్ని సమయములందు కష్టబెట్టి యుందువు. దుష్టదయ్యము పై బడ నుంకించినప్పుడు నుండు మానిసి చాడ్పున నీవు నీకటి దట్టికట్టుము, కామమును కోరికను అణచుము. అప్పుడే నీవు అణగని మనోవికారమును లొంగదీయగలవు. సోమరివై యుండక పఠించుచు, రచించుచు, ప్రార్థించుచు, ఆత్మావలోకనము జేయుచు జీవితమును అమృతమయము జేసికొనుము. దేహపరిశ్రమ వివేక స్వాతంత్ర్యములతో జాగ్రత్తగ సలుపవలెను. ఎల్లరు నొకేవిధమున చేయరాదు.

లోకమునకు జేయు నుపకారము గాక, స్వకీయ కార్యముల తన మందిరమున జేయుట శ్రేయస్కరము, ఐనప్పటికిని జాగ్రత్తగా నుండవలెను. సామాన్యమైననైనను నిర్లక్ష్యము జేయగూడదు. సంపూర్ణముగ నీ విధాయక కృత్యముల నెరవేర్చుకొనిన తరువాత కాలమున్న నీ యిచ్ఛవచ్చిన మార్గము నవలంబింపుము. ఎల్లరు నొకే యాధ్యాత్మిక శక్తి నుపయోగింప వీలులేదు. ఒండొకటి యొక్కనికి యుపయోగించును, కాలముల ననుసరించి సాధకములు మార్పు జెందవలసియుండును. ఒక్కొక్క తరి కొన్ని సాధకములు నిష్ఫలములగును. కొన్ని పనులుండు దినములలో పనికివచ్చును. మఱికొన్ని పవిత్రదినములలో ఫలమిచ్చును. మనోవికారమునకు లోనైయున్న కాలమున కొన్ని సాధనలు కావలసియుండును. మఱికొన్ని ప్రశాంతచిత్తులమై యుండునతఱి ఉపకరించును. చింతాక్రాంతులమై యున్నప్పుడు కొన్ని కోరదగును. వేరైనవి అమృత నికేతనుడగు అఘటన ఘటనాసమర్థుని పొందుచున్నప్పుడానందము చేకూర్చును.

పండుగ దినములలో కొన్ని మంచి అభ్యాసముల నారంభింపవలెను. మహాత్ముల ప్రార్థనలు మనఃపూర్వకముగ సలుపవలెను. రెండు పవిత్రదినముల మధ్య యొక గొప్ప కర్జము సాధింపవలెను. అయ్యది మన మీ లోకమును బాసినను శాశ్వతమైన విందు పొందజేయునటు లుండవలెను. మనము చేయు పవిత్ర కార్యములను పరమాత్మచే బహూకరింపబడునటుల పవిత్ర దివసములలో మనల నాయత్తపఱచుకొని మిక్కుటమగు భక్తి గలిగి నియమముల నిర్వహించి కడు జాగ్రత్తతో దైవమును సేవింపవలెను.

ప్రతి నిమేషమందును మనము ప్రయాణమునకు సిద్ధముగ నుండవలెను. "ఏ సేవకుడు ఆ సర్వేశ్వరుడు చనుదెంచినప్పుడు మేలుకొని యుండునో వానిని యా నిర్గుణుడు సర్వలోకములపై పాలకునిగ జేయును" అని యొక్క సుజ్ఞాని ఆడెను.

ఓమ్ ఏకమేవా ద్వితీయమ్.

న. వె. రత్నం.

---

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, అక్టోబరు, ౧, ౧౯౩౧.

## గాంధి మహాత్ముని ఉపదేశము.

———ooo———

బాహ్య సృష్టియందు భౌతిక నియమములు గాంచుచున్నాము. సూర్యుడు క్రమము తప్పక యుదయించి యస్తమించును. సమస్త గోళములు నియమానుసారము తమ గతులందు చరించును. వాయువు, అగ్ని, జలము నిర్ణీత పద్ధతిని తమతమ ధర్మముల నెరవేర్చును. భూమి సకల పదార్థములను ఒక మహా నియమమునను సరించి తన వైపునకు లాగి యుంచును. జగత్తులో గానబడు నియమము లన్నియు దుర్లంఘ్యములు. వానిని గుర్తెరిగి జాగ్రత్తగ మెలగుట వలన మానవులకు భౌతికాభివృద్ధియు, సౌఖ్యమును చేకూరును. వానిని గమనింపక తద్వ్యతిరేకముగ వర్తించు జనులు ప్రపంచ సంబంధముగ దుర్గతిని, దుఃఖమును, పొందుదురు. పగలు పాటుపడి నేర్వనివాడు తనకొరకు రాత్రులందు వెలుగు రమ్మని యెంత మొరలిడినను వ్యర్థము. ఒకడు నిప్పులో చెయ్యిపెట్టి చల్లగా నుండుమని యెంత కొట్టుకొనినను నిష్ప్రయోజనము. భౌతిక ప్రపంచమునందు మనము మరియొక విషయమును కూడ స్పష్టముగ చూచుచున్నాము. ఎట్టి కార్యము చేయుదుమో, తదనుగుణమగు ఫలమె మనకు లభించును. ఎంత కష్టపడిన, అంత ఫలము కలుగును. మనము గచ్చగింజ పాతిన, కాకరతీగ బయలుదేరదు. గోళ్లు గిల్లుకొనుచు కూర్చుండిన, తినుటకు తిండి దొరకదు. భౌతిక ప్రపంచ మంతయు నియమబద్ధము. భౌతికాభ్యున్నతి వాంఛించు వారెల్లరు భౌతిక నియమములు జవదాటక యనుసరింప వలెను.

భౌతిక జగత్తులో వలె ఆధ్యాత్మిక జగత్తులోను కొన్ని నియమములు గలవు. భౌతిగ జగత్తు ఎంత యథార్థమొ ఆధ్యాత్మిక జగత్తును అంత యథార్థమె యని గుర్తెరింగిన వారు భౌతిక జగత్తునందున్న అనతిక్రమణీయ నియమములవంటి నియమములు ఆధ్యాత్మిక జగత్తునందును గలవని తెలిసికొను చున్నారు. పరమేశ్వరాధీన మయిన సమస్త సృష్టిక్రమము ఆయన యిచ్ఛానుసారము జరుగును. ఆయన యిచ్ఛయె విశ్వమునం దంతటను వివిధ నియమముల రూపమున నున్నది. పశ్చాత్తాపము స్వర్గ ద్వారమును తెరచు తాళము చెవి; పిలుచు వారికి ఈశ్వరుడు పలుకును; ప్రార్థించువారు ఆత్మబలము బడయుదురు; ధనమును గొల్చువారు దైవమును గొలువ జాలరు; పరులకు మన మెట్టి గతి కలిగింతుమొ మన కట్టి గతి కలుగును; ప్రేమ క్రోధమును జయించును— మొదలగు నిట్టి ధర్మ నియమములు ఆధ్యాత్మి జగత్తున జీవించిన సాధుపుంగవులు దానియందు గలవని ప్రకటించిరి. ఆధ్యాత్మిక జీవనము గడపుటకు మానవుడు ఉద్దేశింపబడెను. ఆధ్యాత్మిక నియమముల ననుసరించి జీవితము దిద్దుకొనుట వానికి విధాయకము. గృహ కృత్యములందు, సాంఘిక విధులందు, రాజకీయ కర్తవ్యములందు వాడు ఆధ్యాత్మిక ధర్మనియమములు పాలించినప్పుడె మానవనామమున కర్హుడు.

రామమోహనుని వలె అన్ని విషయములందు కృషిసలుపు శక్తి సామాన్యముగ అందరికి నుండదు. కాని ఏ శాఖయందు ప్రత్యేకముగ పాటుపడ పూనుకొనినను, అన్ని శాఖలందు ధర్మానుగుణమగు వర్తనము కలిగియుండుట చేతనె మనము సర్వతో ముఖమగు నుత్తమ జీవితము గలవారము కాగలము. మత సాంఘిక విషయములందు ప్రత్యేకముగ కృషి సలిపియు, పండిత శివనాథశాస్త్రి తన జీవితము అన్ని శాఖలందు ఆదర్శ ప్రాయముగ నుంచు కొనెనని ప్రఖ్యాతి గాంచెను. అటులనె గాంధిమహాత్ముడు రాజకీయ విషయములందు ముఖ్యముగ పాటుబడుచున్నను సర్వ విషయము లందును మార్గ దర్శకమగు వర్తనము కలిగి యావత్ప్రపంచము యొక్క మన్ననకు పాత్రుడాయెను. ఉన్నతమగు ఆధ్యాత్మిక నియమముల యావజ్జీవితములో పాలించు వారెల్లరు ఏయే విషయములందు ప్రత్యేకముగ పాటుపడినను భక్త వరేణ్యులె. రాజకీయ క్షేత్రమున తీవ్రాందోళనము జరపుచున్నాడను కారణమున గాంధి మహాత్ముని అనేకులు కొని

యూఁడు చుండవచ్చును. మా కా కారణమున ఆతఁడు గౌరవ భాజనుఁ డగుట లేదు. ఆతని సమగ్ర జీవితము ధర్మబద్ధమయి యున్నదను కారణము చేతనే మే మాతనిని స్తుతించుచున్నాము, నమస్కరించుచున్నాము. గాంధి మహాత్ముఁడు ధర్మసూత్రములను గ్రహించెను. వాని ననుసరించి రాజకీయ సమస్య పరిష్కరింప నుద్యమించెను. అది గమనింపని యాతని యనుచరులు గొప్ప మోసమున పడుచున్నారని తలంచెదము. శాంతము, అహింస, పారిశుద్ధ్యము, న్యాయము మున్నగు విషయములకు ఆత డెంత ప్రాముఖ్యత నిచ్చుచున్నది మనము బాగుగ నెరుగవలెను. వానిని గూర్చి యాతఁ డూరక బైటికి చెప్పుటలేదు. తాను ఏది లక్ష్యముగ చూపుచున్నాఁడో ఆ స్వరాజ్యము వానిని దేశీయులను వరించి నప్పుడె రాఁగలదని మాటిమాటికి తెలుపుచున్నాఁడు. న్యాయ వర్తనమును గురించి యిటీవల చెన్నపురియందు మరల నీ తీరున నుపదేశించెను.

“జలియను వాలాబాగులో మనము న్యూనత నొందితి మనియు క్రూరముగ ననాదరించబడినార మనియు ఎఱింగితిమేని మనము పంచమసోదరులను చక్కగ ఆదరించవలయును. అట్లొనర్చి పంచమ సోదరులను నీచముగ జూడమేని స్వరాజ్యమును అచిరకాలములోనే పడయగలము. చాలకాలము పట్టదు. ఘోరమగు ఈ జాతి విభేదము లంతరించిన గాని హైందవుల మగు మనకు ఈ ప్రపంచమున సౌఖ్యముండదు. కష్టముల పాలైన ఈ దురదృష్టభూమి సౌఖ్యమును గాంచనేరదు.”

న్యాయదృష్టియన నట్టిది. ఇతరులు అన్యాయ చేయుచున్నారని చెప్పగలవారు తాము ముందుగ అన్యాయ ప్రవర్తకులుగా నుండగూడదు. ఇతర ధర్మములను గూర్చి గాంధి మహాత్ముని యభిప్రాయములు వెంచి వ్రాయుట యనావశ్యకము. ఆతని ప్రసంగములు వినువారు, చదువువారు వాని నన్నిటి విషయమై యాతఁ డెంత పట్టుదల చూపునది తెలిసికొనగలరు. ప్రతి సందర్భమునందు మన మాతనితో పూర్తిగ నేకీభవింప కున్నను, ఆతఁడు ఉన్నత ధర్మనియమము లనుసరించి జీవితము గడపుచు మార్గ ప్రదర్శకుఁడుగ నున్నాఁడని అంగీకరింపక తప్పదు. మనము ఇతరుల యెడ నెట్లు వర్తించుచున్నామొ పరీక్షించుకొని మన జీవితము నున్నత పరచుకొనుట మన కర్తవ్యము. మన మా విషయమున శ్రద్ధవహించిన పిమ్మట ఇతరుల వర్తనమును విమర్శించి సవరించుటకు మన కర్హతయు శక్తియు గలుగును. ఆత్మ పరిశోధన, ఆత్మ శిక్షణము, ఆత్మోన్నతి మన విధులని గాంధి మహాత్ముఁడు తెలుపుచున్నాఁడు. విశాల విశ్వమునందు గల సమస్త మానవులు ఏక సూత్రమున గుచ్చబడిన పూసలవలె పరస్పర సంబంధము గలిగియున్నారు. ఒకనియందు ధర్మాగ్ని వెలిగిన అది ఇతరులందు పరివర్తనము తప్పక కలిగించును. తల్లియొక్క వాత్సల్యము అవిధేయ పుత్రునియందు ధర్మబుద్ధి కలిగింపక పోవుట లేదు. మనము ప్రేమ స్వభావులమై అహింసా పరులమై అవసరమైన త్యాగము పూర్తిగ చేయ గలిగితిమో, పరుల క్రోధము, దౌర్జన్యము రూపుమాయును. ఈ యుత్తమ ధర్మ సూత్రానుసారము రాజకీయ విషయమున మెలగవలయునని గాంధి మహాత్ముఁడు తోడి దేశీయుల కుపదేశించుచున్నాఁడు. ధర్మము కొరకు బలియగు వారి రక్త బింధువులె ధర్మ్య రాజ్యమునకు బీజములు. రాజకీయ జీవనమును ధర్మానుగుణముగ పరిణామము నొందింపఁబూని గాంధి మహాత్ముఁడు భారతవర్షమునకే గాక లోకమున కంతకు పూజ్యుఁ డగుచున్నాఁడు. పూలతోటకు పాములు, జెఱ్ఱులు, ఆకర్షింపబడి నప్పుడు అది నిరుపయోగ మగు రీతిని బ్రాహ్మసమాజము అయోగ్యులగు వారికి తావలమై దాని ప్రయోజనమునకు భంగము కలుగుచున్నదని వెనుక నొక మిత్రుఁడు మాతో ననెను. అటులనె గాంధి మహాత్ముని యనుచరులమనుకొనుచు అతని యుద్దేశములకు విరుద్ధముగ చరించువారు ఆతని యుద్యమమునకు గొప్ప హాని తెచ్చెదరు. వారినిబట్టి గాంధి మహాత్ముని యుద్దేశములను శకించుట పాడిగాదు. వారలను ఆతఁడె మందలించుచున్నాఁడు. రాజకీయ రంగమును నయ వర్తనము చేతను, బలిదానము చేతను, పవిత్రము చేయుడనియె స్వదేశీయులకు ఆతఁడు చేయు ఉపదేశమంతయు నని గ్రహింతుము గాక !

---

# ధర్మసాధనీ కార్యాలయము.

——:o:—:o:——

ధర్మసాధనీ కార్యాలయమును మెయి౯రోడ్డు మీద నున్న శ్రీ నాళం రామలింగయ్యగారి గృహములలో నొక దానిలోనికి రెండు మూఁడు రోజులలో మార్చుచున్నాము. మా ముద్రాలయమునకు అచ్చుపనుల నిమిత్తము వచ్చువారిక అచ్చటికే రా ప్రార్థితులు.

ముద్రణాయంత్రము, ఇతర సామానులు తిరిగి యమర్చుటకు కొద్ది దినములు పట్టును. మరియు దసరా పండుగదినములు వచ్చుచున్నవి. కాన రాబో ధర్మసాధని సంచిక ప్రకటింప జాలమని విన్నవించుచున్నాము.

సంపాదకుఁడు.

---

## పంచములు, వేశ్యలు.

---:-:-:---

బరంపురములో నిటీవల సమావేశమయిన ఆంధ్ర రాష్ట్రీయ మహా సభయొక్క అధ్యక్షులు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య బి. ఏ; ఎమ్. బి. సి. ఎమ్ గారి ప్రసంగములోని భాగము:—

పొలములోని దుబ్బు, కంచె, కట్ర తీసివేసిన తరువాత వ్యవసాయమునకు పూనుకొన్నాము. దోష్టో ప్రత్తి మొక్క వేసికొన్నాము. సావటిలో రాటము పెట్టుకొన్నాము. పాకిటిలో మగ్గము నిర్మించినాము. మనకు కావలసిన సాధన బలమును, అర్థబలమును చేకూర్చుకొన్నాము. దొరతనమువారి ప్రతిష్టను ఛేదించునట్టి యుద్యమమును బయలుదేర దీసినాము. వెడ్డిపుడుగారు జెప్పినట్లు దొరతనమువారి రాజ్యాంగయంత్ర నిర్మాణ మంతయు ఊగులాడుచున్నది. ప్రజలకును ప్రభుత్వము వారికిని, మద్యపాన నిషేధమును బోధించినాము. కాని ఇంకను మనము నెరవేర్చ వలసిన కర్తవ్యములు రెండు గలవు. అవి మన వేశ్యాసోదరి పంచమ సోదరులకు వర్తించినవి. ఇందులో పంచముల విషయమై చాలామంది నొక్కి చెప్పుచునే యున్నారు. ఈ విషయమై మనకు గలిగే ప్రతిఘటన మింతంత యని చెప్ప వీలులేదు. అదికూడ తగ్గిపోవుచున్నది. పంచముని యొక్క నిమ్నత, కేవలము సాంఘిక మత సంబధమైనదే కాదు. ఆర్థిక సంబంధమైనది కూడ. అట్టివారికి రాటము, మగ్గము, కేవలము భగవత్ప్రసాదముగా పరిణమించును. కాబట్టి, పంచమ బాలురకు నేత నేర్పుటకును, పంచమ నేతగాండ్ర కూటములను స్థాపించుటకును, మన నిధిని వినియోగింప వలెను.

ఇక వేశ్యా సంస్కరణమును గూర్చి మీరెరుగనిది లేదు. ఈ కులము ప్రత్యేకముగ దక్షిణ దేశమునకు నిరూఢమైనది. వేశ్యలు దైవ కార్యములలో భాగముగ చిక్కుకొని యుండుట మతమునకును సంఘమునకును చేటు. ఆ సాంఘిక విప్లవ ఆత్మ సంస్కారమునకు బూనికొని నారు. ఇది యెంతయు సంస్తవనీయము. వివాహము చేసుకొను వేశ్యల విద్యా ప్రబోధమునకు ప్రత్యేక ఆశ్రయములను శరణాలయములను స్థాపించుట అత్యావశ్యకము. ఇంతవరకు అనగా ~~కృష్ణుప్పుద్ది~~ సంవత్సరముల బట్టి వేశ్యాప్రతికూలోద్యమమునందు మనము పాటుబడు చున్నాము. నిజముగా మనకు కావలసినది వేశ్యాను కూలోద్యమము, శరణాలయ స్థాపనము, విద్యా సంరక్షణము, అవినీతి విసర్జనము, వివాహ ప్రోత్సాహము. ఎక్కడనో యొక పిఠాపురం మహారాజుగారీ విషయమై యౌదార్యము జూపిన జాలదు. ఆ కులములో ఆత్మ గౌరవము పెరుగవలెను. ఇతరకులము లీ విషయమై బాధ్యత వహించవలెను. ఈ సమస్య కేవలము వేశ్యలకే వర్తించినదని భావించుట తప్పు. ఇయ్యది స్త్రీ లోకమున కంతకు సంబంధించిన మహద్విషయము.

---

## సువర్ణ పతకములు.

---:o:---

ఆంధ్రవిద్యార్థి మాసపత్రికయందు బ్రచురింపబడు వ్యాసములలో సంవత్సరమునకు నాలెంటికి తక్కువ గాక పంపువారిలో నిరువురకు విలువగల రెండు సువర్ణ పతకములు బహుమతిగా నొసంగబడును. రెండు వ్యాసములు పంపువారికి రజితపతక మొకటి పంప బడును,

నియమములు,

౧ విలేఖకుడు పత్రికకు సంవత్సరమునకు రెండు రూపాయలు చెల్లించి, చందాదారుడుగా నుండ వలయును.

౨ ఈ బహుమతి సందుటకు విద్యార్థులే గాక తదితరులు సైత మర్హులే.

౩ వ్యాసము ఏ విషయముపై నైనను వ్రాయవచ్చును గాని మూడు పుటలు (ఫూల్‌స్కాపు) మించ కూడదు.

౪ సంపాదకీయ వర్గము వారి తీర్మానముపై బహుమతు లొసగబడును.

సంపాదకుడు:—

కైప సుబ్రహ్మణ్య శర్మ, ఏ. యం. ఏ. సి.

అనంతపురము.

---

**Engineering Institute, Ellore.**

ఇంజనియరింగు స్కూలు, ఏలూరు.

అక్టోబరు ౧ తారీఖున స్థాపింపబడును. ఇందులో చదువగోరు వారు రూల్సు (prospectus) కొరకు డి. వి. కృష్ణయ్య, సూపరింటెండెంటుకు, వ్రాయ వలయును.

D. V. Krishnayya,

Suparintendent.




## ఫౌంటెన్ కలము.

1. "బ్లాకు బర్డు" ఫౌంటెన్ పేనా, 12 ct బంగారు పాళీతో రు. 2-10-0
2. "హార్డువేరు" ,, 14 ct ,, 2- 8-0
3. "స్వాన్" ,, 14 ct బంగారు పాళీతో కలది. ప్రశస్తమైనది 5- 0-0
4. "వాటరుమెన్ ఐడియల్" ఫౌంటెన్ పేనా 14 క్యారట్ల బంగారు పాళీ కలది. మిక్కిలి నాణ్యము 7- 0-0
5. "ప్రీమియరు" ,, 14 ct బంగారు పాళీతో ,, 5- 0-0

కలములు వి. పి. గా పంపబడును. వ్రాయునపుడు, సన్నపుపాళీ కావలెనో, ముదుగుపాళీ కావలెనో వ్రాయవలయును. మేము మంచి కలములను చక్కగా పరిశోధించి చూచిన పిమ్మటనే పార్సిలు ద్వారా పంపుదుము. కావున, దూరమునందున్నవారు నమ్మకము కలిగి బంగీలద్వారా వారికి కావలసిన కలములు తెప్పించుకొనవచ్చును. వలయువారు ఈక్రింది అడ్రెసుకు వ్రాసికోవలెను.

యమ్. హెచ్. రావు అండు సన్సు, తపాలాపెట్టె నెం. **29**, కాకినాడ.

## కేసరి—రత్నత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మ వ్యాధులను కుదుర్చును. 24. డౌ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమును తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్య సమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల.
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

38. శీతబేది రక్తబేదికి మందు:—రక్తబేదులకు శ్రేష్ఠమగు ఔషధము. ఉత్తర విరేచనములకు వాడవచ్చును. డబ్బి 1 కి 1 రూపాయ, వి. పి. చార్జి 6 డబ్బిలకు 8 అ. ప్రత్యేకము.

39. విషతిల:—ఎటువంటి తలనొప్పులనున్ను, వొళ్ళునొప్పి, మెడనొప్పి, పక్కనొప్పులు, చేతులు కాళ్ళు నొప్పులు, మరిన్ని దేహములో కలిగేటటువంటి యే నొప్పులనును ఈమందు సిద్ధౌషధము. రెండు లేక మూడు చుక్కలు పుద్దిన తక్షణం స్వస్తమగును. ఇదిగాక తేలు, నండ్రిగబ్బలు, విషపురుగులు కరచిన ఈ మందును పై చెప్పిన ప్రకారం కరచినతావున తోమిన యెడల సౌఖ్యమగును. సీసా 1 కి అణాలు 8, వి. పి. ఖర్చులు ఒకటి మొదలు 6 సీసాలవరకు అణాలు 8 ప్రత్యేకము.

40. సుకుమారతిల:—మొగతనము వల్ల కలిగెడు నొప్పులు, నరము బెరకడం, మొదలగునవి పోగొట్టి మొగతనమువల్ల కలిగిన బలహీనము లన్నిటిని స్వస్తపరచగలదు. వెల సీసా 1 కి రూపాయ 1, వి. వి. చార్జి ఒకటిమొదలు 6 సీసాల వరకు 8 అణాలు ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములను సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితము

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనే వ్రాసుకొనవలయును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయు... నొప్పులు, ...,

బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోష్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.

## ఇది చూడవద్దు

## చూచినచో మరువవద్దు

వైద్యరత్న పండిత

## డి. గోపాలాచార్యులుగారి

## ఇన్‌ఫ్లుయెన్‌జా

## కలరా ప్లేగు

వ్యాధులకు జగత్ప్రసిద్ధి చెందిన

## ఆయుర్వేద దివ్యౌషధములు

మా కలరా, ప్లేగుమందులకు

ముఖ్యప్రాశస్త్యము

20 వత్సరములుగ ఇండియా, బర్మా, సిలోన్, ఏడెన్ మొదలగు చోట్ల అనేక వేల ప్రాణులను, కలరా, ప్లేగునుండి

## కాపాడుటయే

కలరా శెట్టు 1-కి రు 1-2-0

ప్లేగు శెట్టు 1-కి రు 2-2-0

ఇన్‌ఫ్లుయెన్‌జా శెట్టు 1-కి రు 1-12-0

క్యాటలాగు ఉచితము. ప్యాకింగు పోష్టు ఖర్చులు ప్రత్యేకము.

## ఆయుర్వేదాశ్రమం,

41 ఆచారప్పన్ వీధి, జి. టి. మదరాసు.



**Reg. No. M. 1094.**
**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry.

As.

